
# పూర్తికాని శిల్పం

చెళ్లూరి శ్రీ రాజేశ్వరరావు



కొంతమంది తమసొమ్ము ఖర్చు పెట్టుకుని సుఖపడతారు. కొంత మంది ఎదుటివాళ్ళ సొమ్ము ఖర్చు పెట్టి సంతోషపడతారు మరి కొంత మంది ఏమీ ఖర్చుపెట్టకుండా సుఖ పడాలనుకుంటారు. కుండలోని అన్నం తరగకూడదు-పిల్లడు పెరిగి పెద్దవాడు కావాలి. ఇదీ వారితత్వం.

రంగనాయకులు ఈ కోవలోని వాడు. —

అతడో పధకం రచించి అద్భుత మై ‌ యిల్లు కట్టాలను ‌ న్నాడు. శ ‌ కుస్థాపన జరిగింది. ‌ ను లు వే ‌ రం పూర్తయి గృహ ప్రవేశం ల ‌ కి వచ్చింది. కాని ఎ ‌ తో పొర ప ‌ ు జరిగింది. అతడి పధకం స ‌ ికగాలిలోని పిచ్చిక గూ ‌ యింది. ఇ ‌ ాపూర్తయిందా? లేక అ ‌ పూర్తి కా ‌ యిలా?

చదవండి మరి!

ఈ దేశానికి స్వరాజ్యం తెచ్చి పెట్టినందుకు గాంధీగారు గర్వించి వుంటారు. మల్లీశ్వరి లాంటి కళా ఖండం తీసినందుకు బి.ఎన్. కూడ గర్వపడకమానరు. రంగనాయకులు సిటీ మధ్యగా ఆ మేడ కటినందుకు నిత్యం గర్విస్తూనే వుంటాడు. రంగ నాయకులు వెండి చెంబాతో పుట్ట లేదు

అతడి తండ్రి అప్పులు మాత్రం యిచ్చి పోయాడు. రంగనాయకులు కంట్రాక్టర్‌దగ్గర గుమస్తాగాచేరాడు. రంగనాయకులు ఓ యంత్రం. అత డికి సరదాలుకాని, విహారాలు కాని అక్కర్లేదు. డబ్బు సంపాదించాలి. అదే యావ, లక్ష్యం. అతడికి కూడ బెట్టడంలో ఆనందం ఖర్చు పెట్ట డంలో వుండేదికాదు. రెండేళ్ళలో పదివేలు పోగుచేశాడు. అయినా రంగనాయకుల్లో తృప్తి లేదు.

ఇంకా సంపాదించాలి. ఎలాగయినా సరే ఏ చేసినా సరే! ఎవరేమను కున్నా సరే!

చివరకి కంట్రాక్టరీని మోసం చేశాడు. అయిదు లక్షలకి వెయ్యి పెట్టి బయటికి వచ్చి వడ్డీవ్యాపారం అనే సర్కస్‌కి రింగ్‌మాస్టర్ అయ్యాడు. అప్పట్నుంచి అతడిపై రూపాయిల వాన!

తన సంపాదన పెరిగిపోయే సరికి పటిష్టమైన యిల్లు వుండాలని తోచింది అవతలవాడు తన బాకీదారుడే కాబట్టి సెంటర్లోని స్థలం చౌకగా కొనేశాడు. రెండంతస్తుల మేడ కట్టేశాడు. అద్దె టంచన్‌గా వస్తుందని మేడపైని వాటా ఓ గవర్నమెంటు ఆఫీసుకి అద్దెకిచ్చాడు.

క్రింది భాగం కూడా ఇచ్చేద్దామని వుంది. ఎందుకంటే తనూ, కూతురు పావని యిద్దరే వుండేది. ఇద్దరికోసం యింత పెదవాటా ఎందుకు? 'టులెట్' బోర్డు తగిలించాడు. జనం వాసాగారు. రంగనాయకులి హిరణ్యాక్ష వరాలు విని పరిగెత్తేస్తున్నారు.

అలా విశ్వమూర్తి పరుగెత్తలేదు నిలబడ్డాడు.

"రెండు వందలవుతుంది అద్దె, మూడు నెలల అద్దె అడ్వాన్స్ యివ్వాలి. ప్రతినెలా అద్దె ఒకటో తారీఖుకి యిచ్చెయ్యాలి."

విశ్వమూర్తి ఒప్పుకున్నాడు. రంగనాయకులు మిగతా షరతులు చదవసాగేడు. విశ్వమూర్తి రంగనాయకుల్ని పరీక్షగా చూశాడు. చిరుగుల పంచె – మాసిన గడ్డం- చెవులో మందారం- ఈ దరిద్ర అవతారం వెనకాల ధనలక్ష్మి వుంది. ఇంత లోభత్వం మనిషిలో, ఈ అతి జాగ్రత్తలో ఏదో లోపం వుండక మానదు.

"పెళ్ళయిందా?" రంగనాయకులు అడ్వాన్స్ పుచ్చుకొని అడిగాడు.

"లేదు."

"మరెంత వాటా ఎందుకు?"

"వంటమనిషివుంటాడు. హొటల్ భోజనం పడదునాకు."

విశ్వమూర్తి పెళ్ళికాని వాడు. తనకి పెళ్ళికాని కూతురుంది. ఇలు యివ్వడానికి వీల్లేదు అందామనుకున్నాడు. కాని డబ్బుని చూసి అనలేకపోయాడు. మూడ్నెళ్లు జరుగుతున్నా తన షరతులు అంగీకరించి అద్దెకొచ్చే వాళ్ళే కరువయ్యారు. ఎన్నాళ్ళని అద్దె పోగొట్టుకోవడం? కాలంకంటే విలువైనది డబ్బు అతడి కృషిలో.

విశ్వమూర్తి మర్నాడే యింట్లో దిగిపోయాడు

రంగనాయకులు రోజువారీ జీవితంలో పెద్దగా మార్పుండదు. డబ్బు లెక్కలతో అతడికి పెద్దగా నిద్రపట్టదు. నాలుగు గంటలకే మెలకువ వచ్చేస్తుంది స్నానం చేసి గాజులో కూర్చుంటాడు. దైవభక్తికి ఖర్చులేదు కనుక, అది వ్యయరకం కాబట్టి ఆదియే కాకా పూజ చేసి కాఫీత్రాగి వడ్డీ లెక్కలు తిరగేసి, బాకీదారుల యిళ్ళచుట్టూ తిరిగి పన్నెండు గంటలకి భోజనానికి వస్తాడు.

భోజనం కూడ సింపుల్‌గా వుండాలి వున్నది కనుక నాలుగు రకాలు వొండుకు తింటే ఆస్తి నిలుస్తుందా? బ్రతకడానికి తినాలి. తినడానికి బ్రతకకూడదు. ఇదీ అతడి సిద్ధాంతం. డబ్బు ఏ లోకాన వుందో గాని అతడి భార్య అతడు చెప్పినట్లే వుంది. పావనికూడ తల్లి పోలికే. అమాయకురాలు. రంగనాయకులు నందంటే నంది. పందంటే పంది? ఆ పిల్లకి స్వంత తెలివితేటలు కాని, నగరికపు పరుగులుగాని ఏం లేవు.

ఎండవేళ విశ్వమూర్తి దగ్గరనుంచి పేపర్లు తెచ్చుకుని ఆమూలాగ్రం చదువుతాడు. చల్లజాన దగర్నుంచి వడ్డీ వ్యాపారం. రంగనాయకులికి రోజు ఎలా వెళ్ళిందని లెక్కగాదు. ఆరోజు సంపాదన ఎంత? ఖర్చు తగలకుండా వుంటే అది పండగే!

ఆరు నెలలు గడిచాయి

ఒకటో తారీఖు రాకుండానే విశ్వమూర్తి అద్దె యిచ్చేస్తున్నాడు. తను పెట్టిన షరతులు ఏమీ ఉల్లంఘించం లేదు. ఆ మధ్యలో 'యింటి ఖర్చులు ఘోరంగా పెరిగిపోయాయి అంటే' — వచ్చే నెల నుంచి మరో యాభై ఎక్కువ చేసుకోండి అద్దె అన్నాడు రంగనాయకులు పరమానందం చెంది, 'బుద్ధిమంతుడు' అని సర్టిఫికేటు పడేశాడు.

రంగనాయకులికి స్నేహితులు తక్కువ. అసలు అతడెవర్నీ చేరనివ్వడు. ముఖమాటం ఏర్పడితే డబ్బు యివ్వవల్సి వస్తుందని. తన ఆశయానికి విరుద్ధంగా, విశ్వమూర్తి స్నేహంకోసం అపేక్షించాడు. విశ్వమూర్తికి మంచి వుద్యోగం, పెద్ద ఆస్తి వుండటం దీనికి కారణాలు.

విశ్వమూర్తి వందనోట్లు, రూపాయిలా ఖర్చు పెట్టేస్తాడు. అతడి దగ్గరున్న ఫర్నిచర్ తన మేడలో సగం ఖరీదుంటుంది. ఎప్పుడూ ఆడంబరంగా, అట్టహాసంగా వుంటాడు రంగనాయకులు తనకి ఖాళీ దొరికినపుడు అతడితో బాతాఖానీ వెయ్యసాగేడు. విశ్వమూర్తి ఆపిల్ జ్యూస్, బోర్నవీటాయో త్రాగితేగాని వెళ్ళనిచ్చేవాడు కాదు. బజారులో తను ఎక్కడ కనిపించినా తన కారులో యింటికి తీసుకొచ్చేవాడు తన డబ్బు ఖర్చుకాకుండా ఎలాంటి సరదాలు అనుభవించవల్సి వచ్చినా రంగనాయకులికి అభ్యంతర ముండదు.

ఒక ఆదివారం పదిగంటల వేళ- రంగనాయకులు వూర్లో తిరిగి వచ్చి "పేపరు వచ్చిందోయ్!" విశ్వమూర్తి వాటాలోకి వెళ్ళాడు.

విశ్వమూర్తి డ్రాయింగ్ రూంలో లేడు. వంట యింట్లో వున్నాడు. గ్యాస్ స్టౌమీద బియ్యం పడేస్తున్నాడు.

"ఇదేమిటోయ్?"

"మా వంటవాడు పెళ్ళని నిన్న పోయాడు. ఇంకారాలేదు."

"భలేవాడివోయ్ అంతమాత్రానికి నువ్వు చెయ్యి కాల్చుకోవాలా? ఇవాళ నువ్వు మా అతిథివి."

"ఎందుకులెండి.."

"అదేం వీల్లేదు. కాదనకూడదు."

రంగనాయకులు యింట్లోకి వచ్చి కూతురితో విశ్వమూర్తి భోజనానికి వసున్నాడని చెప్పాడు. పావని విస్తుపోయింది. ఆ పిల్లకి వూహ తెలిశాక ఆ యింట్లో మూడో వ్యక్తి పడలేదు. బంధువు ఎవరైనా వచ్చినా, వెంటనే తరిమేస్తాడు.

"కూరలు లేవని వింత విగుడు పప్పు చేశాను" అంది మెల్లగా పావని, విశ్వమూర్తి అలాంటివి తింటాడా అన్న ధ్వనితో.

"కూరలు పట్టుకు వస్తాను. ఏం కావాలో చెప్పు" ఇదే డైలాగు రెండు మూడుసార్లుగట్టిగాఅన్నాడు.

విశ్వమూర్తి పెరటి దారిన పళ్ళెంలో కూరలు, పెరుగు, నెయ్యి తీసుకువచ్చి,"మాయింట్లో వున్నాయి లెండి, ఈ ఎండలో మీరు వెళ్ళాలా? అన్నాడు.

రంగనాయకులికి కావల్సింది అదే.

మరో గంటలో రెండు కూరలు, పాయసం, పెరుగుచెట్నీతో పావని వంట పూర్తి చేసింది. రంగనాయకులు విశ్వమూర్తిని పిలుచుకు వచ్చాడు

"పావనిగారి వంట అద్భుతం" విశ్వమూర్తి మెచ్చుకున్నాడు.

ఇద్దర్నీ మార్చి మార్చి చూశాడు రంగనాయకులు. అతడికో మనోహరమైన దృశ్యం కనిపించింది.

పావనికి పెళ్ళి చెయ్యాలి!

ఈ వూహ చాలాసార్లే వచ్చింది. కాని ఖర్చుకు జడిసి వాయిదా వేస్తూ వచ్చాడు ఇపుడు కాలం కలిసి వచ్చింది

సాయంత్రం టీ త్రాగుతూ "మూర్తికికూడాయిచ్చిరా" అన్నాడు.

పావని టీగ్లాసు తీసుకుని, బెదురుగా పెరటివైపునుంచి లోపలికి వెళ్ళింది. విశ్వమూర్తి యింకా నిదర పోతున్నాడు. పావనికి అపరిచితులతో మాట్లాడే చొరవ లేదు. బొమ్మలా నిలబడి వుంది. ఇంతలో విశ్వమూర్తే లేచి, "మీరా! ఏం కావాలి?" అనడిగాడు

"టీ తెచ్చాను."

"థాంక్స్ కూర్చోండి. నించున్నారేం?" టీ అందుకున్నాడు

**విశ్వమూర్తి తాపీగా చూశాడు- పావనితో పెళ్ళిచేసుకుంటానని నేనెప్పుడూ చెప్పలేదు. మీరయినా అడిగివుంటే అలాగే చేసుకుందును. మీరూ అడగలేదు. సంబంధం కుదిరేదాకా ఆగాతెలివి ఏమయింది!-రంగనాయకులు కంగారుపడ్డాడు...**

పావని కుర్చీ వివర బెదురుగా కళ్ళు తిప్పుతూ కూర్చుంది.

"ఎందాకా చదివారు ?"

"పి. యు. సి."

"వూర్లో కాలేజీ వుండగా మానేశారేం ?"

"మా నాన్న వద్దన్నాడు."

"ఇంట్లో ఒక్కరికీ ఏం తోస్తుంది? శ్రభంగా చదువుకోండి."

పావని మాట్లాడ లేదు

"మీ నాన్నగారు ఒప్పుకోరనా?"

ఆమె తలూపింది.

"నే చెప్తాగా."

"వస్తానండీ" పరుగులాంటి నడకతో బయట పడింది.

టీ యిచ్చి వెంటనే రాకుండా, పది నిముషాలపాటు ఆగి రావడం రంగనాయకులకి తృప్తి నిచ్చింది అతడికి కావల్సిందీ అదే!

రాత్రి విశ్వమూర్తి ఆమె చదువు సంగతి చెప్పినపుడు, అతడి పథకం మరింత బలపడింది.

"ఇంట్లో ఎవరో ఒకరు వుండాలి కదా! అది కాలేజీకి పోతే ఎలా కుదురుతుంది ? కావలిస్తే ప్రయివేటుగా చదువుకోమను. తెలియనివి నువ్వు చెబుదువు గాని."

"నాకేం అభ్యంతరం లేదు" అన్నాడు విశ్వమూర్తి.

పావని బియ్యే చదవసాగింది.

* * *

విశ్వమూర్తి సోఫాలో కూర్చుని ఇంగ్లీషు పోయిట్రీ చెబుతున్నాడు. పావని ఎదురుగా కుర్చీలో కూర్చుని వింటోంది

వాళ్ళేం చేసేస్తున్నారో ని రంగనాయకులు పొంచిచూస్తున్నాడు. ఈ మనుష అతడికేం నచ్చలే. చదువా వల్సింది ?

పావని ఇంట్లోకి రాగానే "నీకె ప్పుడువస్తుందే బుద్ధి? ఛీ. ..నీచదువు ండా ? బ్రతుకు తెరువు తెలీని దువెందుకే ఏడవడాని ?" మండి డ్డాడు.

తండ్రి ధోరణి పావనికర్థం లేదు.

"చూడమ్మాయ్, చదువు ఎప్పు నా వస్తుంది. మూర్తి సరదాగా వుండి, అతడ్ని తిప్పు. మనకి చాలా వుపయోగాలున్నాయి..." హిత బోధ చేశాడు.

అంతటితో వూరుకోలేదు. నాలుగు రోజుల తరువాత కూతురికో చీరకొని "రేపు నీ పుట్టిన రోజమ్మాయి. మూర్తిని పార్టీకి పిలు" అన్నాడు.


ఆ చీర-ఖరీదైనది. పావనికి తండ్రి ద్వారా అంత విలువైన చీర అందుకోవడం అదే ప్రథమం

"పార్టీ అంటే చాలా వుంది వస్తానుకున్నానే" విశ్వమూర్తి అన్నాడు పార్టీకి వస్తూ అన్నాడు.

"కావల్సినవాళ్ళని తప్ప పిలవ లేదు" అన్నాడు రంగనాయకులు.

భోజనాలయ్యాక పావని వంట

ఆదర్శం




-జి. కృష్ణమూర్తి

గిన్నెలు తోముతూ కూర్చున్నది. రంగనాయకులు కోపంగా "దానిది ఏడుస్తుంది అవని.... మూర్తి పిలుస్తున్నాడేమో చూడు." గద్దించాడు.

తండ్రి నోట్లో నానిపోతున్న మూర్తి పట్ల ఆమెకే అభిప్రాయం లేదు. ఓ అభిప్రాయం ఏర్పరచుకునే మనిషయితే రంగనాయకులు ఇంత బాధపడక్కర్లేదు.

"ఏమండీ సినిమాకి వెళదామా ?"

విశ్వమూర్తి, మంచం మీద దొరుతూ "మీ విందుతో భుక్తాయాసంగా వుంది. సాయంత్రం వెళదాం" నవ్వాడు.

పావని తలూపింది. వెంటనే వెళితే తండ్రి తిడతాడని సోఫాలోనే ఫిలింఫేర్ తిరగేస్తూ కూర్చుంది. నిద్రపట్టేసింది.

అయిదింటికి విశ్వమూర్తి లేపితే మెలకువ వచ్చింది.

"ఏమిటీ యిక్కడే పడుకొండి పోయారు."

"మా నాన్న మిమ్మల్ని వదలవద్దంటున్నాడు" అంది అమాయకంగా.

విశ్వమూర్తికి పజిల్ అర్థమైంది.

"బట్టలు మార్చుకురండి. సిన్మా టైందాటి పోతోంది."

రంగనాయకులు వరండాలో కూర్చుని వడ్డీ లెక్కలు చూసుకుంటున్నాడు. పావని ముస్తాబుచూసి "ఎక్కడికి ?" అనడిగాడు.

"సినిమాకి వెళదామంటున్నారు మూర్తిగారు."

రంగనాయకుల్లో చలనం, సంచలనం, సంతోషసాగరం.

విశ్వమూర్తి జ్యూయలరీ షాపు ముందు కారాపాడు. "మీయిష్టమొచ్చిన నగ తీసుకోండి. అది నా బర్త్‌డే ప్రజంటేషన్."

పావని ముత్యాల వుంగరం తీసుకుంది.

వారి మధ్య ఈ రకం సాన్నిహిత్యం చూసి రంగనాయకులు గర్వించాడు. తన పథకం అమోఘం. తిరుగులేదిక.

పది రోజుల తర్వాత విశ్వమూర్తి ఆఫీసు నుంచి వస్తూండగా రంగనాయకులు పోస్టాఫీసు దగ్గర కనిపించాడు. అతడ్ని ఎక్కించుకుని, "రాత్రి విశాఖ పెళ్ళికి వెళుతున్నాను. పావని కంపెనీ ఇస్తుందేమో" అన్నాడు.

"దానికేమోయ్. పావనికూడా ప్రయాణాలంటే సరదా!"



ఎలా?

"ఇంత పెద్ద విమానానికి ఎలా పెయింట్ వేస్తారు నాన్నా!" ఎయిరోడ్రోమ్‌లో తండ్రిని అడిగాడు సూరి.

"ఏముందిరా! పైకెగిరితే పిట్టలా అయిపోతుంది గా! అప్పుడు బ్రష్‌తో వేసేస్తారు" సూరి సందేహం తీర్చాడు సుబ్బారావు.

-ఎస్. విదురప్రసాద్
(హైదరాబాద్)

"మీరు కూడా రాకూడదు."

"నేనెందుకోయ్. మీరిద్దరూ వెళ్ళి రండి."

ఎనిమిదింటికి భోజనాలు చేసి యిద్దరూ బయలుదేరారు. కాకినాడ కివతల కారు పాడైంది.

డ్రయివర్ని కారు బాగు చేయించుకుని హెూటల్‌కి వచ్చి కల్సుకొమ్మన్నాడు. విశ్వమూర్తి, పావని కొంచెం దూరం నడిచి రిక్షాలో హెూటల్‌కి చేరుకున్నారు.

విశ్వమూర్తి గదితీసుకున్నాడు

"అవతలపెళ్ళయిపోతుందేమో!" పావని అంది రూంలోకి రాగానే

"పెళ్ళికి ఇంకా వ్యవధి వుంది."

విశ్వమూర్తి లుంగీ చుట్టుకొని బాత్‌రూంలో ముఖం కడుక్కోడాని వెళ్ళాడు. అతడు వచ్చేసరికి పావని బట్టలు మార్చుకుంటోంది. చీర భుజం మీద వ్రేలాడుతోంది. వంటి మీద బ్రా మాత్రం వుంది. జాకెట్ కోసం సూట్‌కేస్ వెతుకుతోంది.

విశ్వమూర్తి వెనకనుంచి వచ్చి పట్టుకున్నాడు. చీర జారిపోయింది. "మీరా!" విస్మయంగా అడిగింది.

"ఇంకెవరనుకుంటావ్ ?" ఆమెని ఎత్తి మంచం మీద పడేశాడు. దీపాల వెలుగులో ఆమె నగ్న శరీరం చమక్‌మంది.

"మీకిదిన్యాయంకాదు" దిండుతో రక్షణ చేసుకుంటూ అంది.

"ఈ రాత్రి నన్నిలా ఏడిపించడం నీకు న్యాయమా ?" దిండు

లాగి ఆమెని దగ్గరగా లాక -
న్నాడు.

అతడి కౌగిలిలోని వేడికి పా ౦
కరిగిపోయింది.

* * *

ఒకటి. రెండు....ఆరు నెల ౦
గడిచాయి. రంగనాయకులు కి
పావనిలో తనుకోరుకునే లక్షణా ు
ఎక్కడా కనిపించడంలేదు.

ఇంతలో విశ్వమూర్తి శుభ ఖ
ఇచ్చాడు.

రంగనాయకులు పగిలిన బొ ్మ
య్యాడు.

"సత్యనారాయణ గారమ్మా ు
శోభ. ఆయన మా ఫాదర్‌కి క్
ఫ్రెండ్. రెండులక్షలు డవ్రీ ఆ ర్
చేశాడు..." విశ్వమూర్తి ు
తున్నాడు.

"మోసం.దగా" రంగనాయక ు
అరిచాడు.

"మీరేం మాట్లాడుతున్నా రొ
నాకర్థం కావడంలేదు."

"అర్థం కాదులే—" కోప గా
పళ్ళు కొరుకుతూ అన్నాడు.

అసలు రంగనాయకులు యి రి
మధ్య సాన్నిహిత్యం సృష్టి స్తే
వయసు పూరుకోదని, పావని ల
తప్పుకుందని 'ఇదేం పన ్యా
మూర్తి?' అని బెదిరించి పెళ్ళి ్తే
'కట్నం' బాధ వుండదుకదాని న్
వేశాడు. ఫామిలీ ప్లానింగ్‌వారి మ్మ
మాని పది సులభపద్ధతులు తేలి గా
అందుబాటులో వుంటే పావని ' త
కాయ' తినే అవసరం ఎలావస్తు ది?

"మా అమ్మాయితో సరదా లు
తీర్చుకుని, మరో పెళ్ళి చేస ం
టావా?"

విశ్వమూర్తి తాపీగా చూశ డు.
"పావనితో పెళ్లి చేసుకుంట ని
నేనెపుడూ చెప్పలేదు. మీర నా
అడిగివుంటే అలాగే చేసుకుం ను.
మీరూ అడగలేదు. సంబ ధం
కుదిరేదాకా మీ తెలివి ఏమయిం ?"

రంగనాయకులకి తను ఓ పో
తున్నాడని తెల్సు. "నీకు మా తం
తెలియదా పెళ్ళిచేసుకోవాలని?

ఇంకేం మాట్లాడక్కర్లేదని శ్వ
మూర్తి శుభలేఖల కట్టతో బం టికి
వెళ్లిపోయాడు.

డబ్బు 'కొలత' గా భా వి చే
రంగనాయకులు ఓడిపోతారెప హ.
అది స్వయంకృతం. ఏమంటారు ??

*

